భం గురువాణి



12 నవంబర్, 2026

సంచిక-271

రాబియా బస్రి మహానుభావురాలు

రాబియా గొప్ప మహానుభావురాలు, ఆమెను రాబియా బస్రి అని కూడా పిలిచేవారు. ఒకరోజు ఆమె శిష్యులలో ఒకడైన కోటీశ్వరుడు ఆమె ఇంటికి వస్తాడు. అది పూరి గుడిసె, అప్పటికే చీకటి పడింది. ఆమె దర్శనం తర్వాత తల్లి ఇక్కడే తల దాచుకుంటాను, ఉదయం వెళ్ళిపోతాను అంటాడు. అలాగే చెయ్యి నాయనా అంటుంది రాబియా. రాత్రి ఆమెకు ఉన్న రెండు రొట్టెల లో ఒక రొట్టె తినడానికి ఇస్తుంది అతిథికి, ఆ కోటీశ్వరుడు అంతా గమనిస్తున్నాడు, ఆ రొట్టెను తింటాడు. పడుకోవడానికి రెండు చిరిగిన చాపలు మాత్రమే ఉన్నాయి. వాటిలో బాగున్న చాపను అతిథికి ఇచ్చి చిరిగిన చాప లో ఆమె పడుకుంటుంది. కప్పుకునే దానికి దుప్పటి కూడా లేదు. చీర కొంగును కప్పుకొని పడుకుంటుంది. ఉదయం లేస్తాడు ఆ కోటీశ్వరుడైన శిష్యుడు. వెళ్ళిపోయే ముందు ఆ మహానుభావురాలి దగ్గరికి వస్తాడు, అమ్మా చిన్న విన్నపం-ఏమిటి నాయనా? తల్లి మీ శిష్యుడిని నేను, రాత్రి పగలు మిమ్ములనే ధ్యానం చేసే వాడిని తల్లి.

ఎంత హీన స్థితిలో లో ఉన్నావు నీవు ?అమ్మ నీవు ఆజ్ఞాపించు, ఏది కోరితే అది తెచ్చి పెడతాను. అప్పుడు రాబియా అంటుంది నాయనా యాచించ మంటావా నిన్ను? యాచన కాదు తల్లి- మరి ఏమిటిది నా దైవం, నా పరమాత్ముడు నేను ఇదే రీతిగా బ్రతకాలని నిర్ణయించి నాడు, శాసించి నాడు. నేను ఇట్లే బ్రతకాలి నీవు అదే రీతిగా బ్రతకాలి అని నిర్ణయించాడు. ఆ పరమాత్ముని ఆజ్ఞకు వ్యతిరేకంగా నడుచుకో మంటావా.

ఆ యాచన నీ దగ్గర చేయమంటావా? లేదు ఆ పరమాత్మున్నే కోరుతాను, అయితే ఐశ్వర్యాన్ని కాదు, ఈ సుఖాన్ని కాదు, నేను కోరేది ఆ పరమాత్ముని యొక్క చల్లని దయ, చల్లని కృప ఆశీర్వాదం. ఇంతకంటే నేనేమి కోరను. నేను ఇలాగే బ్రతకాలి మీరు అలాగే బ్రతకాలి, ఎండిన రొట్టెలు నేను తినాలి, పూరి గుడిసెలోనే జీవించాలి, ఆ దైవ నిర్ణయం ఇది. ఆయన నిర్ణయించినాడు, దీనికి అడ్డు చెప్పవద్దు, నన్ను మభ్య పెట్టవద్దు అని అంటుంది.

అటువంటి మహానుభావుల అడుగుజాడలే మాకు దారి దీపాలు కావాలి. కనుక శిష్య భక్తాదులరా మీరు కూడా రాబియా బస్రి లాంటి మహానుభావులను, సచ్చిరిత్ర కలిగిన గురువులను ఆశ్రయించి ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.